# ఉమన్ ఆఫ్ మూడ్స్

జి. సరస్వతి



చూసుకుంటు మగవాడి ప్రాణానికి తెరిపిగా ఉండదూ!"

* * *

"ఏమండోయ్! బియ్యం, కూరలు నిండుకున్నాయి. ఆఫీసు నించి వచ్చేటప్పుడు తెండి"

"బజారు పనులు ఆడవాళ్లు చూసుకుంటే మగవాళ్ళకు తెరిపిగా ఉంటుందన్నావుకదా సతీ! మధ్యాహ్నమంతా నీకు తీరికే కనుక బియ్యం, కూరలు నువ్వే తేకూడదా?"

"చీరలూ టాయిలెట్ సామాన్లు కొనుక్కోవడానికైతే బజారుకు వెళ్ళడానికి సరదాగా ఉంటుంది కాని బియ్యంకోసం, కూరలకోసం వెళ్ళడం యిష్టం ఉండదుసుమండీ! మీరు తెస్తేనే రాత్రికి వంట చేస్తాను."

* * *

"మన దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది కనుక అవసరంలేని ఆడవాళ్ళు ఉద్యోగాలకు పోటీ పడకూడదు. తీరుబాటు వుండి తోచకపోతే సంఘసేవకు పూనుకోవచ్చుకదా!"

* * *

"బాలవిహార్‌లో టీచరు పోస్టుకు అప్లయి చేశానండీ! మా క్లబ్బు సెక్రెటరీ గారి మెంద చెప్పి పెట్టిస్తున్నారు. నాకు ఉద్యోగం రావటం ఖాయం."

"అవసరంలేని ఆడవాళ్లు ఉద్యోగాలకు పోటీపడకూడదన్నావుగా సతీ! నా రాబడితో మనం హాయిగా బ్రతుకుతున్నాం. నీకెందుకు ఉద్యోగం?"

"నేనొక్కర్తిని మడికట్టుకొని కూర్చున్నంత మాత్రాన నిరుద్యోగ సమస్య పరిష్కారమైపోతుందా? నేనూ ఉద్యోగంలో చేరితే యింకా ఎక్కువ సౌకర్యాలు సమకూర్చుకొని సుఖంగా బ్రతకవచ్చుకదా!"

"ఇప్పుడు నువ్వేం కష్టపడిపోతున్నావు సతీ?"

"వంటపని, పిల్లల పని చేసి అలిసిపోవటం లేదేమిటి? ఉద్యోగంలో చేరితే వంటమనిషిని ఆయాను పెట్టుకోవచ్చు"

"వంటమనిషికి, ఆయాకు యివ్వటానికే నువ్వు సంపాదిస్తావన్నమాట."

"వాళ్ళకివ్వవలసిన అవసరంనాకులేదు. నా ఆర్జన నా సరదాలకే ఖర్చుపెడతాను."

"నువ్వు ఉద్యోగంలో చేరినందుకు నాకు పెనాల్టీయా సతీ? నీకు న్యాయమేనా?"

"న్యాయాన్యాయాలు విచారించటానికిది కోర్టుకాదు. వితండవాదన చేయక వంటమనిషిని, ఆయాను కుదర్చండి."

మనల్ని కాదు మన బాధ్యతల్ని సీరియస్‌గా తీసుకోవాలి.

—పీటర్ ఉస్తినోవ్

* * *

సత్సంకల్పాలు డబ్బు తక్కువగా వున్న అక్కవుంటు మీద డ్రా చేసిన చెక్కులు.

—జూలిస్ రెనార్డ్

* *

ఎక్కువ సంతోషం పనిచేస్తే వస్తుంది. విచారిస్తూ కూర్చుంటే రాదు.

—మారిస్ మేటర్‌లింక్